**UNIFIL లో అమలు చేయబడిన ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకులపై జరిగిన దాడికి సంబంధించి పత్రికా ప్రకటన**

ఏప్రిల్ 18, 2026

UNIFIL లో నియమించబడిన ఫ్రెంచ్ ఐక్యరాజ్యసమితి శాంతిరక్షకులపై నేడు జరిగిన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. అమరులైన బ్లూ హెల్మెట్‌కు మా నివాళులు అర్పిస్తున్నాము, గాయపడిన మిగతా ముగ్గురు శాంతి పరిరక్షకులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.

2. శాంతి పరిరక్షకులపై జరుగుతున్న నేరాలకు జవాబుదారీతనంపై భారతదేశం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2589ను ప్రవేశపెట్టింది. ఈ దాడిపై తక్షణమే దర్యాప్తు జరిపి, దీనికి పాల్పడిన వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టి, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకులపై జరిగిన ఈ నేరానికి జవాబుదారీతనం ఉండేలా చూడాలని మేము లెబనాన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

3. ఐక్యరాజ్యసమితి ప్రాంగణాలు మరియు సిబ్బంది గౌరవాన్ని  కాపాడుతూ ఎటువంటి ఉల్లంఘనలు/అతిక్రమణలు లేకుండా రక్షణ కల్పించడం యొక్క ప్రాముఖ్యతను భారతదేశం పునరుద్ఘాటిస్తుంది. అలాగే, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆదేశాల మేరకు నియమించబడిన శాంతి పరిరక్షకుల భద్రతను, రక్షణను అన్ని పక్షాలు నిర్ధారించాలని కోరుతోంది.

న్యూఢిల్లీ

ఏప్రిల్ 18, 2026